# సమస్యలుత లెత్తకుండా చూడాలి

**● దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి ● ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రం పరిశీలన**

కొత్తకోటలోద రఖాస్తులుసీ్వకరిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

బీరెల్లిలో దరఖాస్తు ఫారాలను అందజేస్తున్న అధికారులు

కొత్తకోట, డిసెంబర్28: ప్రజల వద్దకు పాలన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన నిర్వహిస్తుందని.. అందుకు అధికారులు ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చొరవచూపాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని రాఘవేంద్రస్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా అధికారులు చొరవ చూపాలన్నారు. మండలంలోని నాటవెల్లి పెద్దతండా, నాటవెల్లి, సత్యహళ్లి, నిర్వెన్‌లో ప్రజాపాలన కార్యక్రమాన్ని జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమోనిక పరిశీలించారు. పట్టణంలోని ప్రజాపాలన కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని ప్రారంభించారు.

***అధికారులు రాక ఆలస్యం***

పట్టణంలో మొదటిరోజు ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ 8గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. ఉదయం 9:30గంటలు కావస్తున్నా సిబ్బంది మాత్రం వచ్చి కేంద్రాల వద్ద పడిగాపులు కాశారు. దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చిన మహిళలు ప్రశ్నిస్తే ఉన్నతాధికారులు రాకపోవడంతో ఆలస్యమైందని తెలిపారు. కార్యక్రమంలో జగన్మోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వేముల శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్, పీజేబాబు, మేస్త్రీ శ్రీను, నరేందర్‌సాగర్ పాల్గొన్నారు.

***సద్వినియోగం చేసుకోవాలి***

గద్వాల రూరల్, డిసెంబర్ 28: ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ సరిత పేర్కొన్నారు. గురురం మండలంలోని బీరెల్లిలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో పాల్గొని లబ్ధిదారులకు దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఐదు పథకాలకు సంబంధించి ఒకే దరఖాస్తును ప్రభుత్వం ఖరారు చేసిందన్నారు. అర్హులైన లబ్ధిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ, కాంగ్రెస్ నాయకులు శంకర్, సంజీవులు, మధుసూదన్‌బాబు, శ్రీనివాస్‌గౌడ్, జయన్న పాల్గొన్నారు.

# ‘ప్రజాపాలన’తో ప్రజల వద్దకే అధికారులు

**● వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ● అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ**



పెబ్బేరులో దరఖాస్తులు స్వీకరిస్తున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి, డిసెంబర్ 28: ప్రజాపాలన కార్యక్రమంలో అధికారులు ప్రజల వద్దకే వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 14వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని లోకల్ బాడీ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రేషన్ కార్డులు లేని వారు ఆందోళనకు చెందకండా ఒక పేపర్‌పై దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం వందరోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుస్తుందన్నారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వార్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అభయ హస్తం గ్యారెంటీ దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఒకే దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. అనంతరం ప్రజాపాలన పోస్టర్‌ను అధికారులతో కలిసి విడుదల చేశారు.

***ప్రజాపాలనలో లబ్ధి చేకూరాలి***

ప్రజలకు ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, దానిని ప్రజలకు అందించేలా కృషిచేయాలని మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్ పేర్కొన్నారు. ఒకటో వార్డులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ లక్ష్మీనారాయణతో కలిసి ప్రజాపాలన కార్యక్రమంలో లబ్ధిదారులకు దరఖాస్తు ఫారాలను అందజేశారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో నవీన్‌రెడ్డి, పీడీ డీఆర్డీవో నర్సింహా, మున్సిపల్ కమిషనర్ విక్రమ్‌సింహారెడ్డి, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

***పెబ్బేర్ మండలంలో..***

పెబ్బేరు, డిసెంబర్ 28: పెబ్బేరు మున్సిపాలిటీలోని 9వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు పాల్గొన్నారు.

***488 దరఖాస్తుల స్వీకరణ***

పెబ్బేరు మండలంలో జనుంపల్లి, పెంచికలపాడు, ఈర్లదిన్నె, బూడిదపాడులో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాల్లో తొలిరోజు 488 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

***పెద్దమందడి మండలంలో..***

పెద్దమందడి, డిసెంబర్ 28: ప్రతినిరుపేద కుటుంబానికి లబ్ధి చేకూరాలన్నదే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం పామిరెడ్డిపల్లిలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో లోకల్‌బాడీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, సర్పంచ్ సిద్దయ్య, ఎంపీపీ రఘుప్రసాద్, ప్రజాపాలన ప్రత్యేక అధికారి రఘునాథరెడ్డి, ఎంపీటీసీ ఇందిరమ్మ, డీఆర్డీవో నర్సింహులు, సర్పంచులు రాధాకృష్ణ, జయంతి, ఉపసర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, ఎంపీడీవో అఫ్జలుద్దీన్, వెంకటయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వడివడిగా ‘గ్రామసభలు’



అలంపూర్ 9వ వార్డులో కౌంటర్‌నుస ందర్శిస్తున్నఅద నపుకలె క్టర్‌శ్రీని వాస్

అలంపూర్, డిసెంబర్ 28: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుంచి పెద్దగా స్పందన కనిపించలేదు. ఉదయం 8గంటలకు ప్రారంభం కావాల్సిన కార్యక్రమం ఒకగంట లేటుగా 9గంటలకు ప్రారంభించినా అడిగేవారు, ఇబ్బంది పడేవారు కనిపించలేదు. అలంపూర్ మండలంలోని కాశాపురం, జిల్లెలపాడులో గురువారం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. కాశీపురంలో 1,596 మంది జనాభకుగానూ 1,350మంది ఓటర్లు, 460 కుటుంబాలు ఉండగా, 438 మందికి రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రజాపాలనలో ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవడానికి ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. సాయంత్రం వరకు మొత్తందర ఖాస్తులు అందాయి.జిల్లేల పాడులో 117కుటుంబాలకుగానూ, 461 మంది జనాభ ఉండగా వారిలో 101 మందికి మాత్రమే రేషన్ కార్డులు ఉన్నాయి. దరఖాస్తులు తీసుకోవాడానికి రెండు కౌంటర్లు ఏర్పాటు చేశారు. మొత్తం కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు తాసీల్దార్ మంజుల, ఎంపీవో చంద్రకళ, కార్యదర్శులు కృష్ణమూర్తి, రాఘవేంద్రపాల్గొన్నారు.

***అలంపూర్ మున్సిపాలిటీలో..***

అలంపూర్ మున్సిపాలిటీలో దరఖాస్తుల స్వీకరణకు 9వ వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ నర్సయ్య ఆధ్వర్యంలో రెండు కౌంటర్లు ఏర్పాటు చేశారు. పట్టణంలోని ఇమాంపురంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సందర్శించారు. దరఖాస్తు ఫారంలో తప్పులు లేకుండా జాగ్రత్తగా నింపాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ, వైస్‌చైర్మన్ శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

***గోపాల్‌పేట మండలంలో..***

గోపాల్‌పేట, డిసెంబర్ 28: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన ప్రజాపాలన గ్రామసభలు గురువారం గోపాల్‌పేట మండలంలోని పాటిగడ్డ తండా, లక్ష్మీతండా, చాకల్‌పల్లి, రేవల్లి మండలంలోని శానాయిపల్లి పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. అభయహస్తం కోసం గ్రామసభల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పాటిగడ్డ తండాలో 154, లక్ష్మీతండా 102, అమడాల కుంటతండా 123, చాకల్‌పల్లిలో 96, శానాయిపల్లిలో 155 వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు భార్గవి, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ కోఆప్షన్ సభ్యులు మతీన్, సర్పంచులు శంకర్, షాలి, వసంత, లక్ష్మి, మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ, దేవ్‌సానాయక్, తాసీల్దార్ శ్రీనివాసులు, లక్ష్మీదేవి, ఎంపీడీవో హుస్సేనప్ప, ఎంపీవో భవానీ, అధికారులు పాల్గొన్నారు.

***ఖిల్లా ఘణపురం మండలంలో..***

ఖిల్లాఘణపురం, డిసెంబర్ 28: మండలంలోని ఆగారం, అల్లమాయిపల్లి, కోతులకుంట తండాల్లో గురువారం ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు. ఆరు గ్యారెంటీల అమలుకు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించినున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలు ఆయా తేదీల్లో నిర్దేశించిన గ్రామాల్లో దరఖాస్తులు సమర్పించాలని ఎంపీడీవో విజయ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ పాండునాయక్, ఎంపీవో, అధికారులు తదితరులు ఉన్నారు.

***సద్వినియోగం చేసుకోవాలి***

వనపర్తి రూరల్, డిసెంబర్ 28: ప్రభుత్వ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కిచ్చారెడ్డి అన్నారు. గురువారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యతగా ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుదర్శన్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

***మదనాపురం మండలంలో..***

మదనాపురం, డిసెంబర్ 28: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలనకు ప్రజలందరూ దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీపీ పద్మావతి అన్నారు. మండలం లోని గోవిందహళ్లి, శంకరమ్మపేట, కొత్తపల్లి, కొన్నూరుతండాలో గురువారం మండల అధికారులు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గోవిందహళ్లిలో 174, శంకరమ్మపేటలో 52, కొత్తపల్లిలో 115, కొన్నూరుతండాలో 114 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ అబ్రహం లింకన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, ఎంపీడీవో నాగేంద్రం, ఆయా మండలశాఖ అధికారులు పాల్గొన్నారు.

***పాన్‌గల్ మండలంలో..***

పాన్‌గల్, డిసెంబర్ 28: మండలంలోని అన్నారం, అన్నారం తండా, బహుదూర్‌గూడెం, బండపల్లి, శాగాపూర్ తండా, దొండాయిపల్లిలో అధికారులు ప్రజలనుంచి ఆరు గ్యారెంటీల అమలుకు దరఖాస్తులు స్వీకరించారు. అన్నారం, అన్నారం తండాల్లో ఏర్పాటు చేసిన గ్రామసభలను అదనపు కలెక్టర్ తిరుమల్‌రావు సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తుల విషయంలో సిబ్బందికి సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రహెమాన్, ఎంపీవో రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

***522 దరఖాస్తు స్వీకరణ***

ఉండవెల్లి, డిసెంబర్ 28: మండలంలోని బైరాపురంలో 5కౌంటర్ల ద్వారా 444కుటుంబలకుగాను 355దరఖాస్తులు, బస్వాపురంలో రెండు కౌంటర్లు ద్వారా 194కుటుంబాలకుగానూ 167 దరఖాస్తులను ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించినట్లు మండల ప్రత్యేకాధికారి భీమేశ్వరరావు పేర్కొన్నారు. రెండు గ్రామాల్లో 522దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు.

***అయిజ మండలంలో..***

అయిజ, డిసెంబర్ 28: మున్సిపాలిటీతో పాటు మండలంలోని గుడుదొడ్డి, జడదొడ్డి, కిష్టాపూర్, వెంకటాపూర్‌లో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ దేవన్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణంలోని 5 వార్డుల్లో ప్రజాపాలన ద్వారా 1,500 దరఖాస్తులను స్వీకరించామని మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ పేర్కొన్నారు. కిష్టాపూర్, వెంకటాపూర్‌లో తాసీల్దార్ సాహెదా బేగం, గుడిదొడ్డి, జడిదొడ్డిలో ఎంపీడీవో సాయిప్రకాశ్ ఆధ్వర్యంలో 779 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

***వడ్డేపల్లి మండలంలో..***

వడ్డేపల్లి, డిసెంబర్ 28: మండలంలోని బుడమొర్సు, జక్కిరెడ్డిపల్లె, మున్సిపాలిటీల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఒక టీంకు ఎంపీడీవో రవీంద్ర , తాసీల్దార్ జ్యోతి పర్యవేక్షణలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధుల సమక్షంలో దరఖాస్తులను స్వీకరించారు. ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో, రైతువేదికల్లో 44 కౌంటర్లలో బుడమొర్సులో 306, జక్కి రెడ్డి పల్లెలో 441 దరఖాస్తులను స్వీకరించామని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ముషాయిదా బేగం, జక్కిరెడ్డి పల్లెలో ఉపసర్పంచ్ తిమ్మప్ప, ఏఈ చిన్న సుబ్బారాయుడు, ఎంపీఓ తిరుపతన్న, ఏపీఎం నరహరి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

***చిన్నంబావి మండలంలో..***

చిన్నంబావి, డిసెంబర్ 28: మండలంలోని చెల్లెపాడు, కాలూరు, గడ్డబస్వాపూర్‌లో ప్రజాపాలన గురువారం ప్రారంభమైంది. తాసీల్దార్ ఎండీ ఇక్బాల్, ఎంపీడీవో రవినారాయణ వేర్వేరుగా ఆయా గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వం అమలు చేయనున్న 5 గ్యారెంటీలకు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకట్రామమ్మ, మండల ప్రత్యేక అధికారి సుల్తాన్, డీటీ శ్రీనివాస్, ఎంపీవో రామస్వామి, ఆర్ఐ రాములు, సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

***ఇటిక్యాల మండలంలో..***

ఇటిక్యాల డిసెంబర్ 28: మండలంలోని గోపల్‌దిన్నె, మొగిలిరావులచెరువులో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొగలిరావుల చెరువులోఎంపీవో భాస్కర్, గోపల్‌దిన్నెలో తాసీల్దార్ వెంకటేశ్వర్లు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి రసీదులను అందజేశారు. సెనిగపల్లె, శివనంపల్లెలో శుక్రవారం దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని ఎంపీడీవో రాఘవ తెలిపారు.

***గట్టు మండలంలో..***

గట్టు, డిసెంబర్ 28: మండలంలోని తుమ్మలచెర్వు, బస్సాపురం, చమన్‌ఖాన్‌దొడ్డి, మల్లంపల్లిలో అధికారులు గ్రామసభలు నిర్వహించి ఐదు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. తాసీల్దార్ ధనుంజయ ఆధ్వర్యంలో తుమ్మలచెర్వు, బస్సాపురం, ఎంపీవో మహేశ్ ఆధ్వర్యంలో చమన్‌ఖాన్‌దొడ్డి, మల్లంపల్లిలో సభలను నిర్వహించారు. ప్రత్యేకాధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం గ్రామసభల్లో దరఖాస్తుల స్వీకరణను పర్యవేక్షించారు. అంతకుముందు ఎంపీపీ విజయ్‌కుమార్ తుమ్మలచెర్వులో గ్రామసభను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిత పాల్గొన్నారు.

***ధరూర్ మండలంలో..***

ధరూరు, డిసెంబర్ 28: మండలంలోని జాంపల్లి, ఓబులోనిపల్లి, పెద్దపాడు, ఎములోనిపల్లిలో తాసీల్దార్ వహీదాఖాతున్, ఎంపీడీవో అబ్దుల్ జబ్బార్ ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మండలంలోని జాంపల్లిలో జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ నజుమున్నిసాబేగం, సర్పంచ్ గణపతి, పంచాయతీ కార్యదర్శి, ఏపీఎం కురుమన్న, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

***మల్దకల్ మండలంలో..***

మల్దకల్, డిసెంబర్ 28: మండలంలోని మంగంపేట, సద్దలోనిపల్లి, పావనంపల్లి, పెద్దపల్లిలో ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు గురువారం ప్రారంభించారు. సద్దలోనిపల్లిలో 8కౌంటర్లు, పావనంపల్లిలో నాలుగు కౌంటర్లు, పెద్దపల్లిలో ఐదు కౌంటర్లు ఏర్పాటు చేసి లబ్ధిదారులతో దరఖాస్తులు స్వీకరించారు. మంగంపేటలో 125, సద్దలోనిపల్లిలో 200, పావనంపల్లిలో 150, పెద్దపల్లిలో 122మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నట్లు తాసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో కృష్ణయ్య తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు రామాంజనేయులు, రాధమ్మ, కిష్టన్న, అశోక్, రెవెన్యూ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, ఏపీఎం సాంబశివుడు, ఏపీవో స్వామి, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

***అమరచింత మండలంలో..***

అమరచింత, డిసెంబర్ 28: మున్సిపాలిటీలోని పది వార్డులతోపాటు మండలంలోని చంద్రఘడ్, చంద్రనాయక్‌తండాల్లో గురువారం ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించారు. జిల్లా పంచాయతీ అధికారి సురేశ్‌కుమార్, మండల ప్రత్యేక అధికారి స్వరణ్‌సింగ్, అమరచింత తాసీల్దార్ షేక్‌చంద్‌పాషాతో పాటు ఎంపీడీవో జ్యోతిఫరూసీయా పరిశీలించారు. అమరచింత మున్సిపల్ పరిధిలో మొత్తం 441 దరఖాస్తులతోపాటు ఆధార్ కార్డు సవరింపులు, రేషన్‌కార్డుల కోసం అదనంగా 41 దరఖాస్తులను అందజేశారని కమిషనర్ మహ్మద్‌ఖాజా తెలిపారు. చంద్రనాయక్ తండాలో 91, చంద్రఘడ్‌లో 253 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

***ఆత్మకూర్ మండలంలో..***

ఆత్మకూరు, డిసెంబర్ 28: మండలంలోని మేడేపల్లి, దేవరపల్లిలో ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మేడేపల్లిలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, దేవరపల్లిలో తాసీల్దార్ రాజు నేతృత్వంలో దరఖాస్తులను స్వీకరించారు. ఆత్మకూర్ మున్సిపాలిటీలోని 10 వార్డుల్లో దరఖాస్తులను స్వీకరించగా 2వార్డుల్లో పంపిణీ చేశారు.

## ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

కేటీదొడ్డి/ధరూర్, డిసెంబర్ 28: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని లబ్ధిపొందాలని అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రారంభమైన ప్రజాపాలన (అభయ హస్తం) కార్యక్రమాన్ని ఆయన గురువారం గువ్వలదిన్నెలో పరిశీలించారు. ఈ సందర్భంగా అభయ హస్తం కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీలను ఉపయోగం పొందే అవకాశం ఉందని, వాటిలో ఏదైనా ప్రజలు సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు. నిర్లక్ష్యం చేయకుండా రేషన్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ధరూరు మండలంలోని జాంపల్లిలో ప్రజాపాలన కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దరఖాస్తుల సమర్పణలో ప్రజల స్పందనపై ఆరా తీశారు. స్త్రీల, పురుషుల కౌంటర్ల ఏర్పాటుపై ఎంపీడీవో అబ్దుల్ జబ్బార్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ సరితారాణి, ఆర్ఐ ఉదయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి మిర్జా హుస్సేన్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జితసేవలను మరింత చేరువ చేద్దాం

అలంపూర్, డిసెంబర్ 28: జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాల్లో నిత్యం భక్తులు నిర్వహించే ఆర్జిత సేవలు మరింత చేరువ చేద్దామని పాలక మండలి తీర్మానం చేసింది. గురువారం ఆలయ ప్రాంగణంలో ఆలయ ఈవో పురేందర్‌కుమార్ అధ్యక్షతన ఆలయ పాలక మండలి సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో నిర్వహించే మహాశివరాత్రి, వసంత పంచమి తదితర పర్వదినాల్లో చేపట్టే విశేష పూజా కార్యక్రమాల గురించి చర్చించారు. విధులకు హాజరయ్యే ఆలయ సిబ్బంది రెగ్యూలర్‌గా ఏరోజుకారోజు పెండింగ్‌లో లేకుండా రిజిస్టర్‌లో సంతకాలు పెట్టాలని సూచించారు. ఆలయాల్లో నిర్వహించే పూజా కార్యక్రమాలపై ముందే సమాచారం ఇవ్వాలన్నారు. భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదాలు అందించాలన్నారు. ఆలయాల్లో అధికారికంగా నిర్వహించే సమావేశాలకు ధర్మకర్తలు మాత్రమే హాజరుకావాలని, బంధువులు హాజరు కాకూడదని సూచించారు. ఆలయ ఆదాయం పెంచి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించే దిశగా కృషిచేద్దామని ఆలయ పాలక మండలి చైర్మన్ చిన్నకృష్ణయ్యనాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల్లో అన్నీ అనుమానాలే..

**● క్లారిటీ లేక పరేషాన్ అవుతున్న జనం**

మానవపాడు, డిసెంబర్ 28: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు పరిచేందుకుగానూ గురువారం ప్రజాపాలన పేరుతో గ్రామసభలను ఏర్పాటు చేసి దరఖాస్తుల స్వీకరణకు స్వీకారం చుట్టింది. మండలంలోని గోకులపాడు, చంద్రశేఖర్‌నగర్‌లో గ్రామసభలను ఏర్పాటు చేశారు. గోకులపాడులో సర్పంచ్ సుజాత ప్రజాపాలన సభను ప్రారంభించారు. అధికారులు దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. దరఖాస్తు తీసుకున్న వెంటనే రసీదు ఇవ్వడంతోపాటు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన ప్రజలకు మాత్రం అన్ని అనుమానాలే మొదలయ్యాయి. కొత్తగా పెండ్లయిన వధువు ఎక్కడ ఏ కుటుంబంలో దరఖాస్తు చేసుకోవాలో అర్థం కాని పరిస్థితి. ఒకే కుటుంబంలో ఇద్దరు కంటే ఎక్కువ మంది మహిళలు ఉంటే మహాలక్ష్మి పథకం వర్తిస్తుందా లేదా, ఆ దరఖాస్తు ఎలా నింపాలి, రేషన్‌కార్డులో రెండు నుంచి మూడు కుటుంబాలు ఉన్నవారు ఎలా దరఖాస్తు చేసుకోవాలి, రేషన్ కార్డులో పేరు నమోదు కాక పోతే కల్యాణలక్ష్మి ఇస్తారా లేదా అనుమానాలు వ్యక్తం చేశారు. పెండ్లి కాని మహిళలు ఒకే కులుంబంలో ఉంటే ఈ పథకం వర్తిస్తుందా లేదా అని అధికారులను ప్రశ్నించారు. ఆధార్‌కార్డు ఉంటేనే ఆరు గ్యారెంటీలకు అర్హులు అవుతారా పదేండ్లలోపు పిల్లలకు ఆధార్‌కార్డు తీయని కుటుంబాలు చాలా ఉన్నాయని రేషన్‌కార్డుల్లో నమోదు చేస్తారా లేదా అంటూ అధికారులను ప్రశ్నించారు. గోకులపాడులో 119మంది, చంద్రశేఖర్‌నగర్‌లో 98మంది దరఖాస్తు చేసుకున్నారు.

## కులాంతర వివాహం చెక్కు అందజేత

ఉండవెల్లి, డిసెంబర్ 28: మండలంలోని పుల్వూరు రైతువేదికలో అయిజ మండలానికి చెందిన స్వాతి, మల్దకల్, పావని చరణ్ కులాంతర వివాహం చేసుకున్నారు. ఒక్కొక్కరికీ ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2లక్షల 50వేల చెక్కులను ఎమ్మెల్యే విజయుడు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్వేతా ప్రియదర్శినితో కలిసి గురువారం అందజేశారు. అనంతరం నియోజకవర్గ స్థాయి ఎస్సీ సంక్షేమ హాస్టల్ అధికారులతో ఎమ్మెల్యే విజయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్లు రాజోళి, ఉండవెల్లిలో నిర్వహిస్తున్న హాస్టల్‌కు సొంత భవనం లేకపోవడంతో ప్రైవేట్ భవనంలో కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ హాస్టల్ వార్డెన్లు రామకృష్ణ, శ్రీనివాసులు, హేమచంద్ర, కృష్ణ, సుజాత పాల్గొన్నారు.

## ఎర్రవల్లి చౌరస్తాలో గ్రామసభ

ఎర్రవల్లి చౌరస్తా, డిసెంబర్ 28: ఎర్రవల్లి చౌరస్తా పంచాయతీలో గురువారం సర్పంచ్ రవి ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరుగ్యారెంటీల పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామంలో అర్హులైన ప్రతిఒక్కరూ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. మండలంలో ప్రజాపాలన దరకాస్తుల స్వీకరణ కార్యకమాన్ని స్